MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID: sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 21-9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ బీఆర్ఎస్

- కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్ కు లేదు
- పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ 39 మంది ఎమ్మెల్యేలను చేర్చుకుంది
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** కేటీఆర్ గొంతు చించుకొని అరిచినా, బట్టలు విప్పుకున్నా బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. శ్రీరంగం మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరని, రాజీనామాలు చేయమని చెబుతున్నారని, మీ హయాంలో నీతులు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని, ఉద్యమం పేరుతో రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్ కు ఉందా ? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు కేటిఆర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను చోరీ చేశారని కేటిఆర్ అంటుండు మేము కాంగ్రెస్ పార్టీలో చేరలేదు, బిఆర్ఎస్

8లో

# లింగ భేదం ముందు ఓడిన రక్త బంధం

- ఆడపిల్లల సాకుతో భార్యాపిల్లల గెంటివేత
- కొడుకుల కోసం చూసే తండ్రులారా మిమ్మలను కన్నది కూడా ఒక ఆడదే !
- ఇంట్లోకి అనుమతి కోసం ఇంటి ముందు తల్లి పిల్లలు
- ఆడపిల్ల సాకుతో భార్యా పిల్లలును వదిలించుకునే ప్రయత్నమా?
- ఆయన పలుకుబడి, డబ్బు ముందు అందరూ దాసోహం అయితున్నారా?
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న స్థానిక పోలీసులు
- చీమ చిటిక్కుమంటే లేచే మహిళా సంఘాలు ఎక్కడ?

7లో

## జాగృతి విద్యా విహార్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** విద్యానగర్ లోని " జాగృతి విద్య విహార్ హైస్కూల్లో" శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పెద్దల అమావాస్యతో ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు మహిళలు, చిన్న పిల్లలు ఒక చోట బతుకమ్మలు పెట్టి వాటి చుట్టు వాలయాకరంగా పాటలు పాడుకుంటూ తిరిగి నిమజ్జనం చేస్తారు. చివరి రోజు సద్దుల బతుకమ్మగా ఆడుతారు. అయితే ఆదివారం నుండి స్కూల్లకు పండుగ సెలవులు ఉండడంతో శనివారం జాగృతి విద్యా విహార్ యాజమాన్యం, ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు కలిసి పెద్దగా తయారు చేసిన బతుకమ్మను పేర్చి ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయురాళ్లు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి పాటలు పాడుతూ వేడుక జరుపుకున్నారు. డీజే పాటల నడుమ కోలాటలు ఆడుతూ సంబరంగా జరుపుకున్నారు. తదనంతరం బతుకమ్మను తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు.





## సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఎస్ఎస్ఆర్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు

- అలరించిన విద్యార్థుల ఆట పాటలు
- తెలంగాణా సంస్కృతికి ప్రతీకగా బతుకమ్మ
- ప్రిన్సిపాల్ మాదగొని బిక్షం గౌడ్

**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తోందని ప్రిన్సిపాల్ మాదగొని బిక్షం గౌడ్ అన్నారు.. మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ హైస్కూల్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉపాధ్యాయులతో కలిసి తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ,బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆడారు. పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.. చిన్నారులు వేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాల గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. (కరస్పాండెంట్ అనురాధ, ఉపాధ్యాయులు జంగిలీ నరసింహ, అశోక్,. కోటి, వెంకటేశ్వర్లు, సాగర్ నర్సింహ, పిట్టల మనోహర్, లావణ్య, స్రవంతి, స్వాతి, మౌనిక, రాజేశ్వరి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దసరా పండగ బొమ్మల కొలువు సంప్రదాయాలకు నెలవు

**కోదాడ సెప్టెంబరు 20 క్రైమ్ మిర్రర్ :** కోదాడ : మున్సిపల్ పరిధిలోని స్థానిక బాలాజీనగర్ లో ఉన్న ఎస్ఆర్ఎం పాఠశాలలో శనివారం దసరా బొమ్మల కొలువును స్కూల్ ఛైర్మెన్ కేశనేని శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... హిందూ సంప్రదాయాలను, ఆచారాలను ప్రతిబింబించేలాగ, పల్లెటూరి వాతావరణం ఉట్టిపడేలాగా, నాటి తరానికి నేటి తరానికి గల వ్యత్యాసాలను చూపిస్తూ నెలకొండపల్లి వారిచే చెక్కతో తయారుచేసిన బొమ్మల కొలువును ప్రదర్శించామని తెలిపారు. అలాగే విద్యార్థులు చేత బతుకమ్మలను రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో దసరా ఉత్సవాలను ప్రారంభించి నిర్వహించామని తెలిపారు అలాగే ప్రకృతి నుంచి వచ్చే బతుకమ్మ పువ్వులు ఆకులలో ఉండే ఔషధ గుణాలను సైతం విద్యార్థులకు వివరించామని ఈ తెలిపారు. ముందస్తు బతుకమ్మ కార్యక్రమంలో1600 మంది విద్యార్థులతో అత్యున్నతమైన విద్యతోపాటు విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని కలిగే విధంగా ఎస్ఆర్ఎం స్కూల్ ముందుఉంటుందని తెలిపారు.



# గూడూరి విజయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గూడూరి అంజిరెడ్డి (రిటైర్డ్ టీచర్) సతీమణి విజయమ్మ ఇటీవల మరణించగా... శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్. కొద్దిరోజుల క్రితం విజయమ్మ ఆరోగ్యం బాలేదన్న విషయాన్ని తెలుసుకొని పరామర్శించేందుకు వచ్చిన సందర్భంలో ఎంతో ఆప్యాయతతో చర్చించిన అన్ని విషయాలను, జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, కొండ గిరి, రవి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# దివ్యంగులకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**రామడుగు, సెప్టెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** రామడుగు మండలంలోని గోపాలరావుపెట్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో 6000/- రుల పింఛన్లు మంజూరు చేయాలని, వికలాంగులకు నూతన పింఛన్లు అమలు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే,బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ బోడిగే శోభ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వికలాంగులకు 6000 రులు పింఛన్లు ఇస్తాం అని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకు రావస్తున్న అమలు చేయకపోవడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. వికలాంగులు రోడ్ల మీద ధర్నాలు చేసే పరిస్థితి తీసుకచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,వారిని ఇబ్బందులకు గురి చేస్తే వాళ్ళ ఉసురు తగులుతుందని ఆమె హెచ్చరించారు. వికలాంగుల పోరాటానికి అన్ని వేళలా బీజేపీ పార్టీ అండగ ఉంటుందని,ఆమె హామీ ఇచ్చారు వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు 2000 రులు పెంచాలని,అర్హులైన వారికి నూతన పింఛన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో అర్హులైన వారితో కలిసి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల అధ్యక్షుడు పల్లపు చిరంజీవి, నాయకులు పీచు రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ బతుకమ్మ సంబరాలు.

**కోదాడ : సెప్టెంబర్ 20 ( క్రైమ్ మిర్రర్ ):** ఘనంగా బతుకమ్మ సంబరాలను శనివారం కోదాడ పట్టణంలోని నయా నగర్ లో గల అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ కరస్పాండెంట్ బి ఎల్. నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ సంబరాల వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకుంట్ల నాగమణి, మల్లీశ్వరి లు పాల్గొని విద్యార్థులతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం చింతకుంట్ల నాగమణి, మల్లీశ్వరి లను ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బిఎల్. నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణలో ఎంతో భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రులు అమ్మవారిని పూజిస్తూ బతుకమ్మ సంబరాల నిర్వహిస్తుంటామని. అలాగే విద్యార్థులకు చదువుతోపాటు పండుగలు, సంస్కృతి సంప్రదాయాలు వాటి విలువలు కూడా తెలియపరచాలని ఉద్దేశంతో స్కూల్ నందు వేడుకలను నిర్వహిస్తుంటామని తెలియజేశారు. ప్రతి విద్యార్థికి



చదువుతోపాటు ఆటలు పాటలు కూడా ఒక భాగమే నని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శిరీష, ఫాతిమా, వీరబాబు, కవిత, నిరోష వెంకటేశ్వరరావు, లక్ష్మి, కళ్యాణి, శ్రీనిధి, ఉమా, మన్మధరావు, లావణ్య తదితరులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు గుత్తా సుఖేందర్ రెడ్డి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తీరొక్క పూలతో ప్రకృతిని దైవంగా తెలంగాణ రాష్ట్ర అడబిడ్డలందరికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని ఆయన అన్నారు. ప్రకృతినే దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని ఆయన చెప్పారు. ఈ తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటపాటలతో, ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, ప్రజల జీవితాల్లో బతుకమ్మ పండుగ వెలుగులు నింపాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు .

# గూడూరి విజయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గూడూరి అంజిరెడ్డి (రిటైర్డ్ టీచర్) సతీమణి విజయమ్మ ఇటీవల మరణించగా... శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్. కొద్దిరోజుల క్రితం విజయమ్మ ఆరోగ్యం బాలేదన్న విషయాన్ని తెలుసుకొని పరామర్శించేందుకు వచ్చిన సందర్భంలో ఎంతో ఆప్యాయతతో చర్చించిన అన్ని విషయాలను, జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి చిహ్నాం బతుకమ్మ పండుగ

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. శనివారం నాగార్జున ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పువ్వులను కోసుకొచ్చి విద్యార్థినీ విద్యార్థులచే బతుకమ్మలను పేర్చి గౌరీమాతను నెలకొల్పి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు భక్తి భావాన్ని పెంపొందించడం కోసమే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న,ముగుళ్ళ వెంకటనారాయణ,మహమ్మద్ మతిన్, ముగుళ్ల మధుసూదన్, నల్లగొండ వెంకట్,రమేష్,సౌమ్య, ప్రియాంక, రాజేశ్వరి ,నవ్య,సునీత, యాస్మిన్, హేమలత, ప్రియాంక, పావని, స్వప్న,శృతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనకు భూ పంపిణీయే దివ్యౌషధం



**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**

**భువనగిరి, సెప్టెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** పేదరిక నిర్మూలనకు భూ పంపిణీయే దివ్యౌషధమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా తెలిపారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు , మహిళల శ్రమ కారణంగానే సంపద వృద్ధి అవుతోందని కానీ వారికి దక్కాల్సిన వాటా దక్కడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. కార్పొరేట్లుకు , అత్యంత ధనికులకు మాత్రమే లబ్ధి చేకూరుతోందని అన్నారు. దేశంలో వివిధ పథకాల పేరుతో పేదలను ధనికులకు దత్తత ఇవ్వడం వెనుక పేదల వనరులను దోచుకునే కుట్రకోణం ఉందని వివరించారు. ఇటువంటి విధానం వల్ల ఎటువంటి ఉపయోగమూ లేదన్నారు. కార్పొరేట్లు , ధనికులపై పన్నులు వేయడం ద్వారా సమకూరే నిధులను సమర్థవంతంగా పేదల అభ్యున్నతికి మళ్లిస్తే పేదరికం మాయమవుతుందని తెలిపారు. హైదరాబాద్ నగరం చుట్టూ రింగు రోడ్ల ఏర్పాట్ల పేరుతో పాలకులు పేదల, రైతాంగం భూములను గుంజుకుంటున్నారని విమర్శించారు. దేశంలో వ్యవసాయాభివృద్ధి తిరోగమనంలో ఉందని అన్నారు. భూమిలేని పేదలు, వ్యవసాయ కూలీలు తమ ప్రాంతంలో పనులు లేక ఇతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున వలసలు వెళ్తున్నారన్నారని వలసల వల్ల పేదల జీవన ప్రమాణాలకు ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రంలో వేలాది ఎకరా ప్రభుత్వ మిగులు భూములు ఉన్నాయన్నాని ఈ భూములను వ్యవసాయ కార్మికులకు, పేదలకు పంపిణీ చేస్తే గ్రామీణ నిరుద్యోగాన్ని రూపుమాపవచ్చని ప్రభుత్వానికి సూచించారు. పేదల కొనుగోలు శక్తి పెరగడానికి భూ పంపిణీ చేయడమే సరైన మార్గమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదలు సేద్యం చేసుకుంటున్నా ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని, మిగులు భూములు పేదలకు పంచాలని వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య , జూకంటి పౌల్ , జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, బోయ యాదయ్య, దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, మానే సాలయ్య, అందెల జ్యోతి, బొల్లెపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల భాగస్వామ్యం- అభివృద్ధికి సోపానం





**- కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే దేశం అభివృద్ధికి నాంది పలుకుతున్నట్టుగా ఉంటుందని, పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అని కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా కడ్తాల్ గ్రామంలో స్వచ్ఛంద, సామాజిక కార్యక్రమాలలో పాల్గొని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందికి పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు.మురుగు, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించడమే కాకుండా, కాలుష్యం నివారించడం కోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వాహన ఒక నిరంతర ప్రక్రియ అని గ్రామంలో ఎక్కడపడితే అక్కడ రోడ్లపై చెత్త వేయరాదని గ్రామపంచాయతీ సూచించిన మేరకు తడి - పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అందించాలని కోరారు. అదేవిధంగా స్వచ్ఛత ఒక బాధ్యత మాత్రమే కాదు, మన సంస్కృతిని మరియు పర్యావరణాన్ని కాపాడడంలో కీలక పాత్ర వహిస్తుందని, శ్రమదానం కార్యక్రమంలో యువకులు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో స్వచ్ఛత కదలిక, పరిసరాల పరిశుభ్రత తోటే సాధ్యమని అన్నారు. బతుకమ్మ మరియు దసరా పండుగల నేపథ్యంలో గ్రామంలో వీధిలైట్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని కోరారు. ఉత్తమమైన పరిపాలన అందించడానికి గ్రామస్తులు గ్రామపంచాయతీ అధికారులకు సిబ్బందికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అల్లాజి, మాజీ వార్డు సభ్యులు కేశని మహేష్, బ్రహ్మచారి, వరికుప్పల సత్యనారాయణ, యువజన నాయకుడు కంబాల అంజి, శ్రీను, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సన్ షైన్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** స్థానిక సన్ షైన్ పాఠశాలలో శనివారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు ఉపాధ్యాయులు అందరూ కలిసి సేకరించిన రకాల పువ్వులతో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ ఆధ్వర్యంలో అత్యంత అద్భుతంగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కోడి వెంకన్న గారు మాట్లాడుతూ తొమ్మిది రోజులు 9 రకాల నైవేద్యాలతో బతుకమ్మలను రకరకాల పువ్వులతో పేర్చి బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులు నిర్వహిస్తారని మరియు వాటి యొక్క ప్రాముఖ్యతలను వివరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినులు నృత్య ప్రదర్శన ద్వారా అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ గారు, ప్రిన్సిపాల్ రవికాంత్, వినయ్, లతీఫ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 64 సంవత్సరాల నిరీక్షణకు తెర భూ భారతి చట్టం 2025 ద్వారా భూ సమస్యలకు పరిష్కారం



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** భూ సమస్యలకు పరిష్కారంగా భూభారతి 2025 సెక్షన్ 6 ప్రకారం మండల పరిధిలోని భూ సమస్యలను పరిష్కరించుటకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తాహాసిల్దారు శ్రీనివాసరావు తెలిపారు. శనివారం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 64 సంవత్సరాల దీర్ఘకాలంగా పరిష్కారం కానటువంటి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం సాదా దస్తావేజు భూము లను రెగ్యులైజ్ చేసి అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.మండల పరిధిలో సుమారు 282 సర్వే నెంబర్లలో 1500 ఎకరాలలో సర్వే నిర్వహించి 680 మందికి లబ్ధిదారులకు పరిష్కారం లభించనుందని తెలిపారు. మండల టీంతో సర్వే ఈ నెల 22 నుండి 27వ తేదీ వరకు మండలంలోని గుండ్ల సింగారం గ్రామంలో 6 టీం ల ద్వారా సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ వద్ద ఉన్న పత్రాలను అందుబాటులో ఉంచుకొని భూమి హద్దులను చూపించాలని కోరారు. సర్వే టీం లో మండల సర్వేయర్, నలుగురు లైసెన్సుడు సర్వేయర్లు ఒక జూనియర్ అసిస్టెంట్,ఒక సీనియర్,అసిస్టెంట్ తో పాటు ఆర్ఐ ఉంటారని తెలిపారు. రైతులు అందుబాటులో ఉంటూ సర్వే టీం కు సహకరించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** దసరా సెలవులు ప్రారంభం కానున్న దృష్ట్యా ముందస్తు బతుకమ్మ సంబరాలను స్థానిక గాంధీజీ విద్యాసంస్థల్లో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గౌరీదేవికి పూలమాలలు వేసి పూజ చేసి బతుకమ్మ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి మరియు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు వారి పుట్టింటిలో ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ... బంధాలు మరియు అనుబంధాలను గుర్తు చేసుకుంటూ.... ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు పూలతో గౌరీదేవిని పూజిస్తారని, మహాలయ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని తెలిపారు. విద్యార్థినులు మహిళా ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రధారణతో, పూలతో అలంకరించుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని పేర్కొన్నారు. సత్యం చెడుపై గెలిచే విజయదశమి సందేశం చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చండూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో కోర్టు ఏర్పాటు చేయాలి....

**సీనియర్ న్యాయవాది మునగాల నారాయణరావు**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గం చండూరు లో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని సీనియర్ న్యాయవాది మునగాల నారాయణరావు ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు నల్లగొండ అడ్మినిస్ట్రేటివ్ జడ్జి (పోర్టు పోలియో జడ్జి) విజయసేన్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహిస్తున్న బి. విజయ్ సేన్ రెడ్డి ఇటీవల నల్లగొండ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా బాధ్యతలు తీసుకొని శనివారం మొదటిసారి నల్లగొండ కోర్టుకు విచ్చేసిన సందర్భంగా మునుగోడు ప్రాంతం న్యాయవాదులు అందరూ కలిసి చండూరులో కోర్టు యొక్క ప్రాముఖ్యతను వివరించి మంజూరు చేయవలసిందిగా కోరారు. అందుకు అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గుర్రం వెంకటరెడ్డి, గిరి లింగయ్య గౌడ్, బొమ్మరబోయిన వెంకన్న, డోలే నర్సాజి, ఆవుల ప్రేమ్ సుందర్, మామిడి ప్రమీల, గంజి వెంకటేశ్వర్లు, భువనగిరి రవి, బరిగల నగేష్, అయితగోని లాలయ్య గౌడ్, మోర ప్రవీణ్ కుమార్, బొమ్మరబోయిన కిరణ్, దువ్వ గీత, ఏలే వెంకటేశ్వర్లు, బొబ్బల స్వామినాథ్, గండూరి వెంకటేశ్వర్లు, జాల సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.



# వికలాంగులకు ఆరు వేలు పింఛన్ పెంచాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ**



**చండూరు, క్రైమ్ మిర్రర్:** మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యాలయాల ముట్టడిలో భాగంగా నల్లగొండ జిల్లా చండూరు మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం చేయుత పెన్షన్ దారులతో మహాధర్నాను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ వికలాంగులకు రూ 6000 పెన్షన్లు పెంచాలని, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 4వేలకు పెంచాలని అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెన్షన్ల పెంచుతామని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని అన్నారు.ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ లో వికలాంగులకు రూ 6000 వృద్ధులు వితంతువులతో పాటు ఇతరులకు రూ 4000 ఇస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి గారు ఇకనైనా మేల్కొని తక్షణమే పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు.లేని యెడల 55 లక్షల మంది పెన్షన్ దారులు కాంగ్రెస్ కు దూరం అవుతారని హెచ్చరించారు. ధర్నా అనంతరం పెన్షన్ దారులు గ్రామపంచాయతీ సెక్రెటరీ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు ఆకారపు యేసు మాదిగ ఏర్పాటు చేశారు. అలాగే ఈనెల 23న మునుగోడులో జరుగు పెన్షన్ దారుల సన్నాహక సభకు తరలిరావాలని కోరడం జరిగింది.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ పూల జాతర

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ను నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ పూల జాతరలో విద్యార్థినులు వివిధ రకాల తెలంగాణ సాంప్రదాయ దుస్తులతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మాత్రమే ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని , తెలంగాణ ప్రాంతంలోని లభించే పూలను తీసుకువచ్చి 9 రోజులపాటు ఘనంగా ఆడపడుచులు బతుకమ్మ ఆటను ఆడుతారని అన్నారు ఈ పూల జాతరను సంస్కృతి చోళ రాజు బట్టు నరసింహ కాలం నుండి ఈ సాంప్రదాయం కొనసాగుతుందని, అంతేకాకుండా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులు భవిష్యత్తు



తరాలకు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక

**ఆక్స్ ఫర్డ్ పాఠశాల విద్యార్థులు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 17 కబడ్డీ, అండర్ 14 వాలీబాల్ క్రీడలో చిట్యాల పట్టణానికి చెందిన ఆక్స్ ఫర్డ్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 18,19 వ తేదీలలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు మరియు ఎంపిక ప్రక్రియలో భాగంగా జరిగిన డివిజన్ స్థాయి పోటీలలో చిట్యాల మండలం కబడ్డీ, వాలీబాల్ జట్ల నుండి చేకూరి శ్రావ్య, సాయి ప్రణీత్, అన్వర్ లు ప్రాతినిధ్యం వహించారు. పాఠశాలలో శ్రావ్య 10వ తరగతి, అన్వర్ 9వ, సాయి ప్రణీత్ 8వ తరగతి చదువుతున్నారు. భవిష్యత్తులో వీరు రాష్ట్ర స్థాయికి ప్రాతినిధ్యం వహించాలని కరస్పాండెంట్ పెద్ది నరేందర్ ఆకాక్షించారు. క్రీడాకారులను, వ్యాయామ ఉపాధ్యాయుడు లింగస్వామిలను శనివారం స్కూలు ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన అభినందించారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ని ప్రగతి మరియు సాయి విద్యా నికేతన్ పాఠశాల ల లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి అనంతరం వివిధ పాటలతొ ఆనందంగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమమం లో పాఠశాల వ్యవహారకర్త గుత్తా మహేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పంతంగి నర్సింహ,జనార్ధన్, శేఖర్, రఫీక్,హంస శ్రీ, నిర్మల, ధనలక్ష్మి,నాగమణి, గాయత్రి, మౌనిక, ఉష,శైలజ, సుష్మా, శ్రీలత మరియు తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపూర్ బివిఆర్ఐటి లో ఘనంగా ఇంజనీర్ల దినోత్సవం

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 20:** బివి.రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 58వ ఇంజనీర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ నేషనల్ లెవల్ 6 అవర్స్ కాడథాన్ %-% బిల్డ్ విజన్ 2%ఖ%25, 2వ ఎడిషన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాజెక్ట్స్ కోఆర్డినేటర్, అజైల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రుధ్వి రాజు పెన్మెట్సా, పి. స్నిగ్ధ హాజరై విద్యార్థులను ఇంజనీరింగ్ ప్రాధాన్యత,వ్ఆవిష్కరణలపై ప్రేరేపించారు. ఈ ఏడాది కార్యక్రమంలో 25 జట్లు, అందులో 4 ప్రతిష్ఠాత్మక కళాశాలల నుండి, పాల్గొని తమ సృజనాత్మక మోడల్స్, డిజైన్ కాన్సెప్ట్‌లు, ప్రాజెక్ట్ ఆలోచనలను ప్రదర్శించాయి. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపల్ డా. సంజయ్ దూబే, కన్వీనర్ డా. ఎస్. కృష్ణరావు, ఆధ్వర్యంలో, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు ఎస్. కలప్ప, జె. శివరాజ్, ఎం. అభయ్ సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇంజనీర్ల దినోత్సవం ఉత్సాహాన్ని ప్రతిబింబించడమే కాకుండా,




యువ ఇంజనీర్లకు తమ ప్రతిభను, భవిష్యత్ మౌలిక సదుపాయాలు మరియు సివిల్ ఇంజనీరింగ్ దిశపై తమ దృష్టిని ప్రదర్శించేందుకు ఒక అద్భుత వేదికగా నిలిచింది. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగ అధిపతులు, డీన్స్, ఫాకల్టీ మెంబర్స్, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల మేనేజర్ బాపిరాజు గారు, సురేష్, ఎఓల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.



# నోవీస్ ప్లే వే స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని నోవీస్ స్ ప్లే వే స్కూల్లో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో శోభాయమానంగా బతుకమ్మలను అలంకరించారు. బతుకమ్మ పాటల పాడుకుంటూ ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్లు హమీద్ ఖాన్, మహేష్, రవి, జాఫర్, ప్రిన్సిపల్ సుధ, ఉపాధ్యాయులు కృష్ణ, కరుణాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీనివాస్ నీ సన్మానించిన మండల మీడియా కన్వీనర్ శ్రీరాముల రవి



**సంస్థాన్ నారాయణపూరం, సెప్టెంబర్ 20(క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరం వావిళ్లపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు యేగ్గడి శ్రీనివాసులు విద్యారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా "ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు" రావడం గొప్పవిషయం అని మండల మీడియా కన్వీనర్, గ్రామ ఇందిరమ్మ కమిటి సభ్యుడు శ్రీరాముల రవి పేర్కొన్నారు. గ్రామంలోని విద్యార్థులకు క్రమశిక్షణ, కృషి, నిబద్ధతతో మార్గదర్శకత్వం అందిస్తూ ఎన్నో విజయాలకు దారి తీస్తున్న శ్రీనివాసులు ఈ అవార్డును అందుకోవడం సమాజానికి,వావిళ్లపల్లి గ్రామానికి గర్వకారణమని రవి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. "సమాజానికి గర్వకారణమైన శ్రీనివాసులు తన యూట్యూబ్ ఛానల్ ద్వారా మోటివేషన్ స్కిల్స్ అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు అని,ఆయన మార్గదర్శకత్వంలో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలి" పేర్కొంటూ ఆయన ఉన్నత స్థాయికి ఎదగాలని మరిన్ని అవార్డులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బి. అశోక్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం ఎస్. విజయ కుమారి కె. శ్రీదేవి, ఆర్. గోవర్ధన్ రెడ్డి, ఎస్. పద్మ కె. రవికల, కె. లక్ష్మీపతి, గ్రామ యువత గుడిపల్లి మధు,వల్లపోజు వంశీ పాల్గొన్నారు.



# సంస్కృతి సంప్రదాయాలకు నిలయం తెలంగాణ

**నవాబ్ పేట్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కే.ఎన్ కృష్ణ కుమార్.**

**ఘనంగా మోడల్ స్కూల్లో బతుకమ్మ వేడుక..**




**నవాబ్ పేట్ సెప్టెంబర్ 20 :** సంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ రాష్ట్రం నిలయమైందని,ఆడపడుచులు అద్భుతంగా జరుపుకునే ఉత్సవం ఈ బతుకమ్మ పండుగ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ఎన్ కృష్ణ కుమార్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ఎన్ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళ ఉపాధ్యాయులు రంగు రంగుల పూలతో అందంగా అలంకరించి బతుకమ్మలను పేర్చి,సాంప్రదాయ తెలంగాణ దుస్తులు ధరించి పండుగ శోభను తీసుకొచ్చారు.పాఠశాల ఆవరణ విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటపాటలు పాడారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని చెప్పారు.వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి భక్తి శ్రద్ధలతో పాఠశాలలో వేడుకలు నిర్వహించిన్నట్లు తెలిపారు.బతుకమ్మతో గౌరమ్మను కూడా నీటిలో వదలడం వల్ల వర్షాల వల్ల కొత్తగా వచ్చి చేరిన నీటిలో ఉండే బ్యాక్టీరియాను పసుపు కుంకుమతో తయారు చేసిన గౌరమ్మను నీటిలో కలపడం వల్ల సుఖ క్రిములను నశించి నీటిని శుద్ధి చేయడం సైన్స్ లో భాగమే ఉందన్నారు. ప్రతిదీ పూర్వికులు ఇటు సైన్సును జోడించి, అటు భక్తిని చూపడం అనేది చాలా గొప్ప విషయం తెలిపారు.అనంతరం బతుకమ్మలను ఉపాధ్యాయులు, విద్యార్థులు నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు తమకు నైపుణ్యమున్న రంగంలో రాణించాలి: ఎమ్మెల్యే మర్రి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మహిళలు తమకు నైపుణ్యం ఉన్న రంగంలో రాణించాలని మల్కాజ్గిరి నియోజకవర్గ శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో మహిళలకు స్వయం శిక్షణ కొరకు 5,జూకి స్టిచ్చింగ్ మెషిన్లు, 5స్టిచ్చింగ్ మెషీన్లు,2పికో మేషిన్స్,2కట్టింగ్ టేబిల్ 50ఛైర్స్,1మిటింగ్ టేబిల్,12మెషీన్ స్టోల్స్,1అల్మార కోసం ఎం ఎల్ ఏ 2,50,000/ (రెండు లక్షల యాభై వేల రూపాయలు) సొంతగా డబ్బు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం తన వంతు సహాయం ఎప్పుడు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్, చంద్రకళ,ప్రేమలత,తార,లక్ష్మి,లలిత మరియు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు డోలీ రమేష్, జనార్దన్, బంటి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా బాధ్యతలు స్వీకరించిన డా. బొల్లెపల్లి కుమార్



**భువనగిరి, సెప్టెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నియమితులైన డా. బొల్లెపల్లి కుమార్ రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ ద్వారా వచ్చిన ఉత్తర్వులను శనివారం జిల్లా కలెక్టర్ కి సమర్పించి అధికారికంగా బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా డా. కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రజా సంఘాల నాయకుడిగా, అనాజిపురం గ్రామ సర్పంచిగా, 16 సంవత్స రాలుగా న్యాయవాది వృత్తిలో ఉంటూ అనేక ప్రజలకు సంబంధించిన సమస్యలపైన పరిష్కారం కోసం కృషి చేశానని, చట్టపరంగా కూడా కోర్టులో పరిష్కారం కోసం నా వంతు ప్రయత్నం చేశానని తెలిపారు. ప్రభుత్వం నామీద నమ్మకముతో నాకిచ్చిన అవకాశాన్ని ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా సారధిగా ఉంటూ అన్ని రకాల సమస్యలను పరిష్కారం దిశగా నిరంతరం నా వంతు బాధ్యతగా కృషి చేస్తానని అందుకు అన్ని వర్గాల ప్రజలు కూడా తగిన సహకారం అందించాలని కోరినారు.



## ప్రజలను ఆదుకోవాలనే ఆకాంక్ష సబితా ఇంద్రారెడ్డిది : అనిల్ కుమార్ యాదవ్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ తిరుమల నగర్ కాలనీకి చెందిన నారాయణ గౌడ్ గుండె ఆపరేషన్ కొరకు మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో మంజూరైన 2లక్షల ఎల్వోసి చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈసందర్భంగా పేదల ప్రజల ఆపత్కాలంలో ఆదుకోవాలని ఆకాంక్షించే నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి అని మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మీర్ పేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్ గౌడ్, మాజీ జట్టావత్ శ్రీనివాస్ నాయక్ లు పాల్గొన్నారు.

## పంచదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూరం, సెప్టెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరంమండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్ కుమారుడు రాసాల జయంత్ సాగర్ పంచదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, జక్కల యాదయ్య, బిజెపి నాయకులు రసాల యాదయ్య, గొల్లూరు యాదయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, బొడ్డుపల్లి లోకనాథం తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి, ఐక్యతకు ప్రతిబింబం బతుకమ్మ పండుగ : లార్డ్స్ స్కూల్స్ చైర్మన్ సిద్దల బీరప్ప

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సంస్కృతికి, ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలిచి ప్రకృతిని, భూమిని ఆరాధించే పండుగగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి సాంప్రదాయ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జిల్లెలగూడ బ్రాంచ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణం మొత్తం పూల పరిమళాలతో కళకళలాడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు సమిష్టిగా రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను తయారు చేసి వాటిని శ్రద్ధగా అలంకరించారు. విద్యార్థుల నుండి వారి తల్లిదండ్రుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు. బతుకమ్మ చుట్టూ విద్యార్థులు వలయంగా తిరుగుతూ సాంప్రదాయ గీతాలు ఆలపించారు. తాళానికి తగ్గట్టు కాళ్లను కదుపుతూ చేసిన నృత్యాలు వేదికను మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. ఈ వేడుకలో తెలంగాణ జాతి సంస్కృతి, ఆచారాలు ప్రతిఫలించాయి. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ ఇలాంటి ఉత్సవాలు విద్యార్థుల్లో ఐక్యతా భావం, సంస్కృతి పట్ల గౌరవం పెంపొందిస్తాయని తెలియజేశారు. అదేవిధంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్



రెడ్డి మాట్లాడుతూ పూలతో ఆడే ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తు చేస్తుందని తెలియజేశారు. తర్వాత లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత మాట్లాడుతూ సంప్రదాయాలను పిల్లలు చిన్న వయసులోనే ఆచరించడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎంఎల్ మరియన్ మాట్లాడుతూ బతుకమ్మ పూలలోని ప్రతీ పువ్వు ప్రత్యేకత, ఆచారాల వెనుక ఉన్న శాస్త్రీయ, సాంప్రదాయ కారణాలను వివరించారు. పండుగ సందర్భంగా పాఠశాల ప్రాంగణం మొత్తం ఉత్సాహం, ఆనందం నిండిపోయింది. బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలు చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

# పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అపార్ కార్డు అవగాహన కార్యక్రమం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జిల్లా ప్రాజెక్ట్ పరిధిలో ఖిలగడ్డ హెల్త్ సెంటర్, తాటిపల్లి సెక్టార్ లోని మోరపల్లి, పోలాస సెక్టార్ లోని జాబితాపూర్ గ్రామాలలో స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం మరియు పోషణ మాసంలో భాగంగా అపార్ కార్డు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జగిత్యాల సిడిపిఓ మమత మాట్లాడుతూ పోషణ మాసంలో భాగంగా ఈరోజు షెడ్యూల్ ప్రకారం ప్రతి సెంటర్ లో 3సంవత్సరాల నుండి 6సంవత్సరాల పిల్లలకు అపార్ ఐడి చెయ్యాలి అని కాబట్టి ఈరోజు ప్రతి సెంటర్ లో చెయ్యడం జరుగుతుంది అని మరియు ఈ అపార్ ఐడి ఒకసారి సెంటర్ లో చేసుకుంటే ప్రైవేట్, గవర్నమెంట్ ఏ స్కూల్ కి వెళ్ళినా కూడా ఇదే అపార్ ఐడి తో జాయిన్ చేసుకోవడం జరుగుతుంది అని మరియు పై చదువుల వరకు ఇది పని చేస్తుంది కాబట్టి అంగన్వాడి సెంటర్ లో ఉన్న 3సంవత్సరాల నుండి 6సంవత్సరాల పిల్లలు అందరూ కూడా ఈ అపార్ కార్డు చేసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో కొంత మంది పిల్లలకు అపార్ కార్డు లు జెనరేట్ చెయ్యడం జరిగింది. పోషణ మాసం ప్రతిజ్ఞ చేయడం జరిగింది. మరియు స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ భాగంగా చర్మ వ్యాధుల స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీపతి వార్డు



ప్రజలకు టెస్ట్ లు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ డిఎం %డ% హెచ్ ఓ శ్రీనివాస్, చర్మ వ్యాధుల డాక్టర్ శ్రీపతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంతోష్, ఆర్. బి.ఎస్.కే. మెడికల్ ఆఫీసర్ సురేందర్, హెల్త్ సూపర్వైజర్ మాధురి, వేణుగోపాల్, జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత, ఎసిడిపిఓ సన ఆఫ్రిన్, సూపర్వైజర్ లు రాజశ్రీ, స్వరూప, లావణ్య, అంగన్వాడి టీచర్ లు, ఆయాలు, ఏ ఎన్ ఎం లు, ఆశలు,తల్లులు, పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ : పారిజాత నర్సింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో ఎన్ఎస్యుఐ తెలంగాణ ఉస్మానియా యూనివర్సిటీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించేందుకు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను చాటేందుకు బతుకమ్మ పండుగ ప్రపంచంలోనే ప్రసిద్ధి అని అన్నారు. ఇది మహిళల ఐక్యతకు, ప్రకృతితో వారికున్న అనుబంధానికి ప్రతీకగా



నిలుస్తుందని అన్నారు. ఆడపడుచులకు అన్నదమ్ములు అండగా నిలిచి గొప్పగా జరుపుకునే పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మెంబర్ రంగు బాలలక్ష్మి, గద్వాల్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ రేగులపాటి రమ్య రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం ఇందుజా రెడ్డి, విద్యార్థి నాయకులు మేదా శ్రీను, చింతకింది రంజిత్, వినయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లింగ భేదం ముందు ఓడిన రక్త బంధం

**తుంగతుర్తి క్రైమ్ మిర్రర్ :** కొడుకు పుట్టలేదనే సాకుతో భార్య, ఇద్దరు కూతుళ్లను ఇంట్లోంచి తరిమేసిన ప్రబుద్ధుడి నిర్వాకం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల ప్రకారం.. తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన పేర్ల కుశలవ సుజాత దంపతుల కూతురు అనురాధ కు తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన మట్టపల్లి నరసయ్య వెంకటమ్మ దంపతుల కుమారుడు మధు తో 2012 లో వివాహం జరిగింది.వీరికి ఇద్దరు ఆడపిల్లలు పుట్టే వరకు కాపురం సజావుగానే సాగింది. అప్పటి నుండి అత్తింటి వారి వేధింపులు మొదలయ్యాయి.ఆడపిల్లలు పుట్టారనే నెపంతో అత్తింటి వారు తమ కొడుకును విడిచి వెళ్లి పోవాలని మానసికంగా శారీరకంగా, హింసించ సాగినట్లు ఆమె ఆరోపించింది. పెద్దమనుషులు పరిష్కరిస్తారని సంవత్సరాలు గడుస్తున్న, భర్తకు దూరమై, పిల్లలు తండ్రికి దూరమై కష్టాలు పడుతున్నారు. అలాంటి పరిస్థితిపై తన పుట్టింటికి వెళ్ళిన అనురాధ, తన బిడ్డల భవిష్యత్తు కోసం మనసును మార్చుకొని శుక్రవారం తన అత్తగారింటికి ఇద్దరు బిడ్డలతో కలిసి రాగా మధు.. అతని తల్లిదండ్రులు ఇంట్లోకి రానివ్వకపోవడంతో ఇంటి ఆరుబయట రాత్రి తన ఇద్దరు బిడ్డలతో కలిసి, ఇంటి ముందు చెట్టు నీడలో బిక్కుబిక్కుమంటూ తిండి లేక కూర్చుంది. ఈ సంఘటన స్థానిక పోలీసులు తెలుసుకొని, ఓ కానిస్టేబుల్ వచ్చి చూచి, కనీసం మానవత్వం చూపకుండా ప్రదర్శించారు. శు




క్రవారం రాత్రి పరిశీలనకు వచ్చిన పోలీసు అధికారి ఎవరు, ఈ విధంగా ఎందుకు జరిగిందో, కనీసం ఆమె మామ కుటుంబాన్ని మందలించకపోవడమేంటిదని మహిళలు ప్రశ్నిస్తున్నారు. జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ విచారణ జరిపి, మహిళల పట్ల న్యాయం చేయాల్సిన పోలీసులు ఈ విధంగా చేయడం సమాజానికి సిగ్గుచేటు. నిర్లక్ష్యం వాయించిన పోలీసులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక మహిళా నాయకులు మహిళలు కోరుతున్నారు.

# గట్టుప్పల మండల అభివృద్ధి పనులపై చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం

**గట్టుప్పల, క్రైమ్ మిర్రర్:** గట్టుప్పల మండల అభివృద్ధిపై చర్చకు రావాలని బిఆర్ఎస్ పార్టీ చేసిన సవాల్ ను కాంగ్రెస్ పార్టీ స్వీకరిస్తూ చర్చకు ఎప్పుడైనా, ఎక్కడైనా సిద్ధమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం ప్రతి సవాల్ చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై అబండాలు వేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కూల్చివేసి నిర్మాణ చేపట్టలేక అసంపూర్తిగా వదిలేశారని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనశాల నిర్మాణాన్ని చేపట్టకుండా అసంపూర్తిగా ఉంచారని,ఎన్నికల ముందు గట్టుప్పల అంతంపేట రోడ్డుకు,కల్వర్టు నిర్మాణానికి ఎంతో అట్టహాసంగా శంకుస్థాపనలు చేశారని,వావిళ్ళపల్లి గట్టుప్పల రోడ్డు మంజూరు చేయించామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకున్నారని ప్రొసిడింగ్ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అసంపూర్తిగా ఉన్న గ్రంథాలయ భవనాన్ని సుమారు 25 లక్షల వ్యయంతో నిర్మాణాన్ని పూర్తి చేశామని,వడ్డెర కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు,కురుమ సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు, పట్టణంలో సీసీ కెమెరాలు నిర్మాణానికి రూ.4 లక్షల రూపాయలు,వీధిలైట్ల కొరకు రూ.4లక్షల రూపాయలు,మండల వ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ రూ.75 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు,మురికి కాలువల నిర్మాణం చేపట్టారని అన్నారు.ఇంకా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,రోడ్డు వెంట జంగల్ కటింగ్ కు రూ.10లక్షల రూపాయల పనులకు టెండర్లు వేయాలని అన్నారు.రైతులకు రుణమాఫీ,రైతు బంధు, ఉచితంగా 24 గంటల నాణ్యమైన కరెంటును అందిస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలనే కాకుండా అనేక సంక్షేమ పథకాలతో పాటు సన్న బియ్యాన్ని,మండల వ్యాప్తంగా 1325 నూతన రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేసిందని అన్నారు. మండలంలో అనేక రోడ్లకు ఇప్పటికే ఎస్టిమేషన్ వేయడం త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. గత ప్రభుత్వం మంజూరు మాత్రమే చేసిందని నిధులు ఇవ్వలేదు అన్నారు. మండలంలో ఐదు చెరువులకు మరమ్మతులకు మరమ్మత్తుల నిమిత్తం 65 లక్షలు ఎమ్మెల్యే మంజూరు చేయించారని తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు దండు యాదగిరి రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామల యాదయ్య, గిరి శంకర్,మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్,చెరుపల్లి ఆంజనేయులు,భీమగాని మల్లేష్, నామని బుచ్చయ్య,దోర్నాల అంజయ్య,కర్నాటి లింగయ్య, రావుల పర్వతాలు,భీమనపల్లి రాములు, బాలం మహేష్,పగిళ్ల శంకర్,కర్నాటి గణేష్,చెరుపల్లి చంద్రమౌళి,ఎండి అబ్బాస్,కొత్త యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉప్పల వెంకటేష్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనవలసిందిగా ఉత్సవ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉప్పల వెంకటేష్ కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణా రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకొనే బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేస్తూ లార్డ్స్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దుర్గామాత నవరూపాలు, వారి హావ భావాలు, నృత్యం ఆద్యంతం ఆసక్తి కరంగా సాగింది. లార్డ్స్ గ్రూప్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాతూ తెలంగాణా రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని ఆ బతుకమ్మను కోరుకున్నాం అన్నారు. ఈ కార్యక్రమం లో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పంచదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్ కుమారుడు జయంత్ సాగర్ పంచదినకర్మ( దినాలు)కు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.





## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దూదేకుల సంఘం ధన్యవాదములు

**-దూదేకుల రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన రేవంతన్న కా సహారా పథకాలు ప్రవేశపెట్టడం శుభసూచకమని దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాహెబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకాలు ప్రవేశపెట్టడంలో మా దూదేకుల సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ కృషి చాలా ఉందని వారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా (గోపాలపురం)రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్( కైకొండాయిగూడెం) జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహ్మద్ సుభాని బాబు జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ అన్వర్ పాషా రియల్ ఎస్టేట్ ఖమ్మం నగర నాయకులు షేక్ సిద్ధిక్, షేక్ రంజాన్ షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్నది ప్రజా ప్రభుత్వమని నిరంతరం ప్రజలకు అందుబాటులో అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ లో సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఇద్దరు లబ్ధిదారులకు రమేష్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు .సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇవ్వడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త సాంప్రదాయానికి నాంది పలికింది అన్నారు. మూతపడిన ఐడియల్ కంపెనీ ఎన్నో ఏళు ్లగా వాటర్ వర్క్స్ కు సుమారు రూ.40 కోట్లు బాకీ పడింది. ఈ కారణంతో కంపెనీలో పనిచేసి రిటైర్ అయిన 170 కుటుంబాలకు వాటర్ వర్క్స్ సంస్థ నీటి సరఫరాను నిలిపివేసింది. సదరు బాధితులు రమేష్ కి సమస్యను విన్నవించడంతో ఆయన వాటర్ వర్క్స్ యాజమాన్యంతో మాట్లాడి వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో వారు రమేష్ కి, వాటర్ వర్క్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కుక్కల రమేష్, అరుణ్, మధు, నర్సింగరావు, శివా చౌదరి, రాజేందర్, జ్యోతి, రజిని తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ గొంతు చించుకొని అరిచినా, బట్టలు విప్పుకున్నా బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరు

లోనే ఉన్నామని ఎమ్మెల్యేలే చెప్తున్నారు. అలా అనడానికి కేటిఆర్ ఏలా అనగలుగుతున్నాడని అన్నారు. కేటీఆర్ మీ హయాంలో కోట్ల రూపాయలతో సంతలో పశువులగా 36మందిని మీరే కొన్నారు. అందుకే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదా..? పార్టీ ఫిరాయింపులపైన ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసినా జనం కన్నెత్తి కూడా చూడరు అన్నారు. కేటీఆర్ ఆరోజు మీరెందుకు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదు..? ముగ్గురు ఎంపీలు, 16 మంది ఎమ్మెల్సీలను మీ పార్టీలో చేర్చుకున్నప్పుడు నీకు ఈ సంగతులు తెలియవా..? పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ 39 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకుంది. ప్రజాస్వామ్యం ఖుని చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు మీరు కేటిఆర్, కేసీఆర్ కొడుకు కూతురు ని డిబార్ చేసారని ప్రజలు అనుకుంటున్నారు. రాష్ట్ర పరువు తీసింది నీ చెల్లె, నీ చెల్లెని డిబార్ ఎందుకు చేసావో ప్రజలకు చెప్పు కేటిఆర్. గ్రూప్1 పోస్ట్ కు 3కోట్లు తీసుకున్నారని వాళ్ళ తల్లిదండ్రుల ఉసురు పోసుకుండు కేటిఆర్. యూరియా కోరత దేశ వ్యాప్తంగా ఉన్నదని తెలిసి కూడా బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వం పై అబద్ద ప్రచారం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో గెలుస్తుంది కేటిఆర్ గుర్తు పెట్టుకోవాలి. మొదటి ఐదు సంవత్సరాలు మీ హయాంలో మంత్రి వర్గంలో మహిళా మంత్రి లేదు అని, మీరు ఒక్క సంవత్సరంలోనే బాండ్ల రూపంలో 500 కోట్లు దోచుకున్నారు. కేటిఆర్! తల, తోక లేకుండా కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, ప్రాజెక్టు కమిషన్ల కోసమే కట్టారు. హరీష్ రావు కాళేశ్వరం పై విచారణ అపమని పిరికొడి లాగా కోర్టు చుట్టూ తిరుగుతుండు. బావ, బామ్మర్ది హరీష్ రావు, కేటిఆర్ ల చిన్న మెదడు చితికిందని, తుమ్మిడీ హట్టి ప్రణాళిక మొదలవలేదు హరీష్ రావు. అప్పుడే దోపిడీ అంటున్నారు. నీకు, నీ పార్టీకి ఇక బతుకు లేదు భవిష్యత్తు లేదు..మీ నాయన నువ్వు ఫెయిల్యూర్ మీ చెల్లె మాటలకు జవాబ్ చెప్పు. ఆడ పిల్ల మీద దాడి చేయకుండా ముందు మీ కుటుంబ పంచాయితీ ని పరిష్కరించుకో కేటిఆర్. అవినీతి చేసిన మిమ్ముల్ని ఫామ్ హౌస్ లో దాక్కున్నా, ఎలుక బొక్కలో దాక్కున్నా గుంజుకొచ్చి బొక్కల వేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని అన్నారు. కేటీఆర్ ఇంకా పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మేమే గెలుస్తాము అని, ఓట్ల చోరీ కన్నా ఎమ్మెల్యే చోరీ చాలా దుర్మార్గం, చాలా దారుణం అని అంటున్నారు. బీజేపీ - ఎన్నికల సంఘం చేపడుతున్న ఓట్ చోరీ పై "ఓటర్ అధికార్ యాత్ర" తో క్షేత్రస్థాయి పోరాటానికి దిగారు. ఓట్ చోరీ జరిగిందని రాహుల్ గాంధీ యువతను మేల్కొలుపుతున్నాడు. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తుందని, ఇటు ఎన్నికల కమిషన్, అటు బిజెపి చేస్తున్న మోసాలకు అడ్డుకట్ట పడేవరకు ఉద్యమం ఆగదు అని అన్నారు. మీరు రాష్ట్రాన్ని దోచుకుని, భ్రష్టు పట్టించినా సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాడిలో నడిపిస్తుండు అని, 2047 వరకు తెలంగాణ రాష్టాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుండు అన్నారు.



## పారిశ్రామిక వాడలో మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడు కృషి చేస్తా....

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించడానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శనివారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ ఐలా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాస్బుక్ ఫోటో సార్ అంట ఐలా నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి తన వంతు కృషి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐలా చైర్మన్ పి స్వామి గౌడ్, కార్యదర్శి వి రవీందర్రావు, సంయుక్త కార్యదర్శి టి సుధాకర్, సభ్యులు వై జగదీష్, ఎం సురేష్, అఖిల్, శివకుమార్ తయాల్, శివా అర్జున్, బదురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాలానగర్ లో అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాలు

**బాలానగర్, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి యేటా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా నేడు సాయంత్రం 6:00 గంటల నుండి బాలానగర్ దుర్గామాత గుడి ఎదురు రోడ్డు వద్ద బతుకమ్మ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విచ్చేయుచున్నారు. కావున స్థానిక నాయకులు, కాలనీ, బస్తిల అసోసియేషన్ సభ్యులు, ఆడపడుచులు అందరూ తమ తమ బతుకమ్మలతో భారీ సంఖ్యలో పాల్గొని ఎంగిలిపూల బక్కమును విజయవంతం చేయాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.



## టీజేఎస్ అధ్యక్షుడు ప్రో.కోదండరాంని కలిసిన ఖమ్మం జిల్లా నేతలు

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** తెలంగాణ జన సమితి పార్టీ ఆఫీసులో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని జిల్లాల జిల్లా అధ్యక్షా కార్యకర్తలు లు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా నుంచి జిల్లా నుండి షేక్ సర్దార్ హుస్సేన్ జంగిపల్లి రవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాబోవు కాలంలో పార్టీ నిర్మాణం తెలంగాణ ఉద్యమకారుల తరఫున వారి సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జిల్లా అధ్యక్ష కార్యదర్శుల పాత్ర జిల్లా ఇన్చార్జిల పాత్ర గురించి ప్రధానంగా చర్చించడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల గురించి ఈసారి అన్ని జిల్లాలలో సన్నాహక సదస్సులు నిర్వహించాలని తీర్మానించారు. స్థానిక ఎన్నికలలో పోటీ అనే అంశంపై చర్చ గోష్టి జరిగింది. ఈ చర్చలో ప్రొఫెసర్ కోదండరాం పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేసారు.

## ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన గుడ్ల కీర్తన



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్పేట్ ప్రాంతానికి చెందిన గుడ్ల రాధా శ్రీనివాస్ దంపతుల కుమార్తె గుడ్ల కీర్తన మొదటి ప్రయత్నంలోనే ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరాలని తల్లిదండ్రులు ఇతరులు తెలుపుతూ అభినందించారు.

# నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం

**లబ్ధిదారులకు రూ. 3.50 యాభైవేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** అనారోగ్య పారిన పాడిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఈగ కిష్టయ్య, ఈగ రమ, మాదాస్ విజయ, పరుశ బాలమల్లేశ యాదవ్, రూపావతి సాసుపల్లి, యేశాల కృష్ణవేణి, సింగిరెడ్డి రమాదేవి గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి శనివారం తన నివాసం వద్ద మూడు లక్షల యాభైవేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, పెద్ద అంజి యాదవ్, బాలకృష్ణారెడ్డి, ఆరిఫ్, మక్బుల్ బాయ్, సురేష్ రెడ్డి, లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్డిఎఫ్ ఫండ్స్ ను వెంటనే మంజూరు చేయాలి

**డివిజన్ పర్యటనలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35వ డివిజన్‌లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజ్ అవుట్‌లెట్ సమస్య తన దృష్టికి రావడంతో ఆ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. డ్రైనేజ్ నీరు మరియు అధిక వర్షపాతం సమయంలో బడంగ్‌పేట్, బాలాపూర్ పై ప్రాంతాల నుండి విపరీతంగా వర్షపు నీరు చేరి డ్రైనేజ్ వ్యవస్థ పొంగిపొర్లుతోందని అ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు అవస్థలు ఎదుర్కొంటున్నారని స్థానికులు వివరించారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, ఎస్ఎన్డిపి నాలా అధికారులతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకై మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో మంజూరైన ఎస్డిఎఫ్ ఫండ్స్ తక్షణమే మంజూరు చేయాలని రేవంత్ సర్కార్ కు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కమిషనర్, డీఈ, ఇతర అధికారులు, మాజీ కార్పొరేటర్ సౌందర్య విజయ్, అర్కల కామేష్ రెడ్డి, శీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, మదారి రమేష్ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పల్లె జంగయ్య గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ దారుల పింఛన్లు పెంచాలి.

**రేవంత్ రెడ్డి సర్కార్ కు పెన్షన్ దారుల నిరసన సెగ**

**జాబితాపూర్, లక్ష్మిపూర్, కార్యదర్శులకు వినతి.**

**- ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్**




**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్, లక్ష్మీపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నలవాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో చేయూత పెన్షన్ దారుల తో ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్ హాజరై కార్యదర్శులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నక్క సతీష్ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెన్షన్లు పెంచుతానని చెప్పిన హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. 55 లక్షల మంది చేయూత పింఛన్ దారుల ఓట్ల కోసం పింఛన్ పెంచుతామని మాట ఇచ్చి ఓట్లతో ఓట్లతో అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్న పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తూ వృద్ధులు వితంతువులు వికలాంగులు మోసం చేస్తున్నాడని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని సీఎం రాజీనామా చేయాలని పింఛన్ పెంచుకుంటే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని పింఛన్ దారుల పింఛన్ పెంపు కోసం భవిష్యత్తులో మంద కృష్ణ మాదిగ సారధ్యంలో ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమని స్థానిక సంస్థ ఎన్నికల్లో బుద్ధి చెప్పి తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నీలం నరసయ్య, పెన్షన్ దారులు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టీ న్యూస్ రిపోర్టర్ ఎడ్ల రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** టీ న్యూస్ ఛానల్లో సిటీ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న రిపోర్టర్ ఎడ్ల రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి ఆంధ్రప్రభ కార్యాలయం వద్ద అట్టహాసంగా జరిగింది. రంజిత్ కుమార్ జన్మదినం సందర్భంగా సహపాత్రికేయులు కూకట్ పల్లి ఆంధ్రప్రభ జోన్ ఇన్చార్జి దాసరి రాహుల్ ప్రదీప్, తెల్ల హరికృష్ణ సహపాత్రికేయులతో కలిసి రంజిత్ కుమార్ ను శాలువాతో సత్కరించి, పూల బొకే అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సహపాత్రికేయులు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వెలికి తీసి ప్రజల మనసులను ఆకట్టుకునే విధంగా చిత్రీకరిస్తాడని అన్నారు. టీ న్యూస్ ఛానల్లో అంచలంచలుగా ఎదుగుతూ ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ రవి, నడిపోల్ల రవీందర్, పంతం వెంకటేష్ పటేల్, మణి శంకర్ నాయుడు, ఇప్ప రాకేష్ పటేల్, కుల్ల రాజు పటేల్, శ్యాం సుందర్ పటేల్, రెహమాన్, భాను, బలరాం శ్రీను, కాసాని రంజిత్, నజీర్, సైదులు, అనిల్, కోటేశ్వర్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లవేళలా కృషి చేస్తా

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లవేళలా కృషి చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ విజయ దుర్గ నగర్ కాలనీ (జిపిఆర్ లేఔట్) సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా రూ. 38 లక్షల సీసీ రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శనివారం కొలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి, 2వ డివిజన్ అధ్యక్షులు సురగాని వీరబాబు గౌడ్, కమిటీ అధ్యక్షులు అంబారెడ్డి వంగల, రాకేష్ రెడ్డి సంకెపల్లి, మురళి, రవీందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్ది నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డి, మెడ వెంకట్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, ఏవి రెడ్డి, విజయ్ కుమార్, సందీప్ రెడ్డి, హరీష్, జెగ్గా మధుసూదన్ రెడ్డి, సురేందర్ కుమార్, గూడూరు మురళి కృష్ణ, సుబ్రహ్మణ్యం (సుబ్బు), యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.






## పోషకాహారం తీసుకోవటం ద్వారానే ఆరోగ్యం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ప్రతి ఒక్కరూ పోషకాలు ఉన్న పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని చివ్వెంల ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీవాణి అన్నారు. శనివారం మండల పరిధిలోని సోమల తండా ఆవాసం రేగడి తండా అంగన్వాడి కేంద్రంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు, పోషణ అభియాన్ లో భాగంగా తల్లులకు కిశోర బాలికలకు పోషకాహారం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు భోజనంలో పప్పులు, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, పాల పదార్థాలు వంటి సమతుల్య ఆహారం తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి.రోజుకు తగినంత నీరు తాగడం, సమయానికి ఆహారం తీసుకోవడం, తేలికపాటి వ్యాయామం చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రం ద్వారా ఇస్తున్న అదనపు పోషకాహారాన్ని, తీసుకుంటూ పిల్లల బరువులను చూడాలని కోరారు. అనంతరం అపార్ ఐడి క్రియేట్ చేయటంపై అంగన్వాడి టీచర్లకు అవగాహన కల్పించారు. ఈనాటి కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ, పాఠశాల హెచ్ఎం శ్రీదేవి, డీసీ విజయలక్ష్మి,అంగన్వాడీ టీచర్లు గుగులోతు కమల, భారతి సుజాత లీల ఇందిరా సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయన, దేవి దర్శనం చేసుకుని నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం దుర్గామాతను ప్రార్థించారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు సాంప్రదాయ పూర్వక స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆలయ దర్శనం ఎప్పుడూ ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది. అమ్మ ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం రావాలని అమ్మవారిని వేడుకున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా, స్థానిక నాయకులు, అనుచరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి మైనార్టీ శాఖ మంత్రి లక్ష్మణ్ కి దూదేకుల సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు

**-షేక్ సయ్యద్ భాష**

**తెలంగాణ నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి తెలంగాణ నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ భాష ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిన్న ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల నుంచి మా దూదేకుల స్థితిగతులు మీద పోరాటం చేస్తున్న ఏ ప్రభుత్వం మమ్మల్ని ఇప్పటివరకు పట్టించుకోలేదు 19/09/2025 న తెలంగాణ ప్రభుత్వము జారీచేసిన (రేవంత్ రెడ్డి కా సహారా నిస్కిన్ మరియు ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన ) పథకాలలో మా దూదేకుల మరియు ఫకీర్ కులస్తులను ప్రత్యేకంగా గుర్తించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి తెలంగాణ నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రత్యేక ధన్యవాదాలు ఈ పథకాలలో దూదేకుల కులస్తుల్ని చేర్పించడంలో ఎంతో కృషి చేసిన



గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ రియాజ్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.రేవంత్ రెడ్డి సర్కారు కాంగ్రెస్ ప్రభుత్వం మా నూర్ భాషా దూదేకుల మీద దృష్టిపెట్టి మాకు మా దామాషా ప్రకారం మాకు చెందాల్సిన రిజర్వేషన్స్ ఇవ్వాలని రాజకీయపరంగా విద్య వైద్య పరంగా సాంఘిక పరంగా న్యాయం చేసినట్లయితే దూదేకుల కులస్తులు ఆ పార్టీకి రేవంత్ రెడ్డి కి మా రియాజ్ ఆధ్వర్యంలో వారి సూచన సలహాలతో అండగా ఉంటామని తెలిపారు.



## రేణు అగర్వాల్ హత్య కేసులో కీలక సమాచారం ఇచ్చిన క్యాబ్ డ్రైవర్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** ఇటీవల నగరంలో సంచలనం సృష్టించిన రేణు అగర్వాల్ హత్య కేసులో నిందితులను త్వరత గతిన పట్టుకునేందుకు సహకరించిన ఒక క్యాబ్ డ్రైవర్ ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి సన్మానించారు. వివరాల్లోకి వెళితే కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల రేణు అగర్వాల్ దారుణ హత్యకు గురైన సంఘటన సంచలనం సృష్టించింది. అయితే ఇదే ప్రాంతానికి చెందిన డ్రైవర్ గా పనిచేస్తున్న శ్రీకాంత్ పోలీసులకు ఇచ్చిన సమాచారం నిందితులను పట్టుకునేందుకు ఎంతో ఉపయోగపడింది. క్యాబ్ డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకు ఝూర?ండ్ రాష్ట్రానికి చెందిన రోషన్, హర్ష, రాజకుమార్ లను అరెస్టు చేసి రిమాండ్ పంపించారు. కాగా ఒక బాధ్యత కలిగిన పౌరుడుగా పోలీసులకు సహకరించి నేరాన్ని చేదించేందుకు తన వంతు గా కృషి చేసిన శ్రీకాంత్ ను శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అతనిని సత్కరించి రివార్డ్, నగదు అందజేశారు. మరోవైపు ఎంతో కీలకంగా మారిన ఈ కేసును దర్యాప్తు చేసిన బాలానగర్ డిసిపి సురేష్ కుమార్, కూకట్ పల్లి పోలీసులను సిపి అవినాష్ మహంతి అభినందించారు.



## పంచశీల పాఠశాలలో బతుకమ్మ వేడుకలకు హాజరైన మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పంచశీల పాఠశాలలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ వేడుకలకు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు స్వయంగా తీరొక్క పూలతో చేసిన బతుకమ్మలు ఆకుట్టుకున్నాయని, పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ద్వారా చదువుకునే పిల్లలకు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన పెరిగిందని, ఇలాంటి వేడుకల ద్వారా పిల్లలు మన సంస్కృతికి మరింత దగ్గర అవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచశీల పాఠశాలల అధినేత శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు అనిత, మహిళా టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** గట్టుప్పల్, పుట్టపాక గ్రామాలకు చెందిన చేనేత కార్మికులు వర్కాల వేణుగోపాల్, పానుగంటి క్రాంతి, అప్పం యాదమ్మ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏబీపీఎస్ నాయకులు కోరారు. అనంతరం వారు ఆర్థికంగా సహకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని నేతన్న యాత్ర చైర్మన్ %ఒ% అఖిల భారత పద్మశాలి సంఘం పొలిటికల్ వింగ్ చైర్మన్ బొల్ల శివ శంకర్, ఏబీపీఎస్ పొలిటికల్ వింగ్ జనరల్ సెక్రటరీ డా. సమత, ఏబీపీఎస్ మహిళా విభాగ్ అధ్యక్షులు దుషాంతల, ప్రధాన కార్యదర్శి సునీత, హ్యాండ్లూమ్ విభాగానికి చెందిన తిరుమల పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో చేనేత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. గట్టుప్పల్, పుట్టపాక గ్రామాలకు చెందిన చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళన కల్గించే అంశం అని వారు తెలిపారు. ఆప్టస్ బ్యాంక్ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న అప్పడం యాదమ్మతో పాటు ముగ్గురికి రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని స్పష్టం చేశారు. అప్పుల భాదతో బాధపడుతున్నవారు, ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.